గుండె పోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం గ్రామానికి చెందిన పలివెల బంగార్రాజు(42) ఉపాధి పనులు చేస్తూ గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. సీతానగరం లంకలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మట్టి రోడ్డు పనులు చేస్తున్నారు. ఎప్పటిలానే గురువారం బంగార్రాజు ఈ మట్టిపనులకు వెళ్లాడు. పని చేస్తుండగా ఆకస్మికంగా కుప్పకూలాడు. వెంటనే ఎపిఒ నాగశేషవేణి, ఉపాధి సిబ్బంది అతన్ని సీతానగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలి

- బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలి
- కలెక్టర్‌కు దళిత, ప్రజాసంఘాల నాయకుల వినతి
- 25 మందితో తిరుమలయపాలెం దళిత పోరాట కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

తిరుమలాయపాలెంలో దళితులపై విచక్షణారహితంగా అర్ధరాత్రి విద్యుత్ సరఫరాను నిలుపుదల చేసి దాడికి పాల్పడిన పోలీసులు, గ్రామ పెత్తందారులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత, గిరిజన ప్రజా సంఘాల నాయకులు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలతకు వినతిపత్రం అందించారు. ఆనం కళాకేంద్రం సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లైబ్రరీ హాల్లో తూర్పు గోదావరి జిల్లా దళిత, గిరిజన ప్రజా సంఘాలు గురువారం తిరుమలాయపాలెం ఘటనపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఎస్‌సిలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు జిల్లా పరిధిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. రెండు, మూడేళ్లుగా దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులు, పాలకులు, పోలీసులు వ్యవహరిస్తున్న తీరును పలువురు ఈ సమావేశం దష్టికి తీసుకొచ్చారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలను ఎదుర్కొనేందుకు దళిత, గిరిజన ప్రజాసంఘాలు రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని, బాధితులకు అండగా నిలిచేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించేందుకు ప్రత్యేకంగా ఒక కమిటీని వేసుకుని ముందుకు సాగాలని నిర్ణయించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు టి.అరుణ్, అజ్జరపు వాసు, జువ్వల రాంబాబు, కప్పల

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దళిత, ప్రజాసంఘాల నాయకులు

వెలుగుకుమారి, తురకల నిర్మల, కోరుకొండ చిరంజీవి, తదితరులు గోకవరం మండలం తిరుమలాయపాలెం దళితులపై జరిగిన దాడికి సంబంధించిన వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన దళితులందరూ కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ స్థలంలో ప్రతిష్టాపించుకున్నారని, దీనిని ఓర్చుకోలేని పెత్తందారులు, సుమారు 150 నుంచి 200 మంది పోలీసులు దళితులపై దాడి చేసి విచక్షణారహితంగా కొట్టారన్నారు. మహిళలను జట్టుపట్టుకుని కొట్టి, కులం పేరుతో దుర్భాషలాడారన్నారు. మీకు అంబేద్కర్ విగ్రహం కావాలా? అని అంబేద్కర్‌ను అవమానకరించేలా మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా దాడి చేశారని వివరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడ నుంచి తరలించారని తెలిపారు. పోలీసులు, పెత్తందారుల దాడిలో ఐదుగురు మహిళలకు కాళ్లు చేతులు విరిగిపోగా, సుమారు 50 మందికిపైగా దళితులు గాయాలపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి జరిగిన నాటి నుంచి గ్రామానికి చెందిన దళితులను బయట ప్రాంతానికి వెళ్లనీయకుండా, ఇతర ప్రాంతాల నుంచి గ్రామంలోని దళిత పేటకు వెళ్లనీయకుండా 144 సెక్షన్, సెక్షన్ 30 పేరుతో పోలీసులు అడ్డుకుంటున్నారని తెలిపారు. ఎస్‌సిలపై దాడి చేయడమే కాకుండా బాధితులైన ఎస్‌సి యువకులపైనే అక్రమంగా కేసులు పెట్టి రిమాండుకు తరలించారని వివరించారు. దాడి జరిగిన మరుసటి రోజు నుంచి ఎస్‌సిలను సాంఘిక బహిష్కరణకు గురిచేశారన్నారు. హోటళ్లలో టిఫిన్, మందుల షాపులో మందులు, కిరాణా దుకాణాల్లో కిరాణా సరుకులను ఇవ్వకుండా పెత్తందారులు ఆదేశాలు జారీ చేయడంతో ఎస్‌సిలు సాంఘిక బహిష్కరణకు గురవుతున్నారన్నారు. తహాశీల్దార్, విఆర్‌ఒ, విఆర్‌ఎ, గ్రామ సెక్రటరీల సమక్షంలోనే సాంఘిక బహిష్కరణ కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ ఈ నెల 15న బాధితులను పరామర్శించి ధైర్యాన్ని కల్పించారన్నారు. ఇప్పటి వరకూ మరేయితర ప్రజాప్రతినిధులు కాని, అధికారులు కాని ఆ గ్రామాన్ని సందర్శించలేదని వివరించారు. కలెక్టర్‌గా తిరుమలాయపాలెం గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా నిలవడంతోపాటు, అంబేద్కర్ విగ్రహాన్ని అదే ప్రాంతంలో పున ప్రతిష్టాపించాలని, దాడికి గురైన బాధితులకు భరోసా, భద్రత కల్పించాలని, నిందుతులపై అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, బాధితులకు ప్రభుత్వపరంగా నష్ట పరిహారం చెల్లించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై కలెక్టర్ స్పందించారు. ఈ ఘటనపై వాస్తవ, అవాస్తవాలను తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న జెసి తేజ్‌భరత్, కలెక్టర్ మాధవీలత, ఎంఎల్‌ఎ వెంకట్రావు

అర్హులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో అర్హత కలిగిన లబ్ధిదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. అర్హుల జాబితాకు అనుగుణంగా భూసేకరణ పూర్తిచేసి త్వరితగతిన స్థలాలు కేటాయింపులు జరపాలని ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోపాలపురం నియోజకవర్గం హౌసింగ్ , జగనన్న కాలనీలు, ఇళ్ల స్థలాలపై పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యుఎస్, రెవెన్యూ అధికారులతో కలెక్టర్, ఎంఎల్‌ఎతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ఎన్‌పిఐ, 90 రోజుల కార్యక్రమం, గడప గడపకు మన ప్రభుత్వం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల కేటాయింపును వేగవంతం చేయాలన్నారు. గోపాలపురం మండలంలో 1,149కు 1,043 ఇళ్లను, దేవరపల్లిలో 2,944కి 2,461, నల్లజర్లలో 2,016కి 1,046 ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. ఇంకా నియోజకవర్గం పరిధిలో 1,559 ఇళ్లను కేటాయించాల్సి ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వ భూమి, లేదా భూసేకరణ ద్వారా 55,41 ఎకరాలను గుర్తించాల్సి ఉందన్నారు. నిర్మాణాలు స్టేజ్ కన్వర్షన్, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తహాశీల్దార్లు, ఎంపిడిఒ, ఇతర శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఎన్‌పిఐ కింద 7,096, తొంబై రోజుల్లో ఇళ్ల స్థలాల కింద 1,155, జిజిఎంపి కింద 1,696 వెరసి 9,947 దరఖాస్తులు వచ్చాయన్నారు. స్థలాలు కేటాయించిన ప్రతి ఒక్క ఇల్లు తప్పనిసరిగా ప్రారంభించేలా చూడాలన్నారు. జగనన్న కాలనీలో ఉన్న లే అవుట్ల వద్ద తాగునీరు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనుసంధాన రహదారుల నిర్మాణం పనులు, భూముల పెండింగ్ లెవెలింగ్ పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఇందుకు సంబందించిన నివేదికలతో బుధవారం రావాలన్నారు. భూసేకరణ కోసం గుర్తించిన భూములను జెసి, ఇతర అధికారులు పరిశీలిస్తారన్నారు. గ్రామాల వారీగా అర్హుల జాబితాను కచ్చితంగా మండల అధికారులు నిర్ధారించాలన్నారు. ఎంఎల్‌ఎ తలారి మాట్లాడుతూ, గోపాలపురం నియోజక వర్గంలో 4బి సర్వే కోడ్స్ కింద 263 స్థలాలు, మ్యాపింగ్ కింద 93, జియో ట్యాగింగ్ కింద 75 పూర్తి చేయాల్సి ఉందన్నారు. కాలనీలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. నల్లజర్ల 1,2, ఆవాపాడు, చోడవరం, దూబచేర్ల-1, ముసల్లంక, ప్రకాశరావుపాలెం, సుభద్రపాలెం, తదితర గ్రామాల్లో ఇళ్ల స్థలాల పెండింగ్ అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ సమా వేశంలో జెసి ఎన్.తేజ్‌భరత్, డిఆర్‌ఒ జి.నరసింహులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

55 గ్రామాల్లో రీసర్వే : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో ఫేజ్-2 జగనన్న భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా 55 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను చేపడతామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. గురువారం సిసిఎల్‌ఎ స్పెషల్ సిఎస్ జి.సాయిప్రసాద్ వెలగపూడి నుంచి కలెక్టర్లతో ఫేజ్ -2 సర్వే, జగనన్నకు చెబుదాం, మ్యుటేషన్స్, భూ మార్పిడిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి ఎన్. తేజ్ భరత్‌తో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. జిల్లాలో ఫేజ్-2లో 55 గ్రామాల్లో జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం కింద సర్వే నిర్వహిస్తున్నామన్నారు. 9 గ్రామాల్లో హక్కుల రికార్డులను సిద్ధం చేశామని తెలిపారు. సర్వేయర్లు 26 గ్రామాల్లో, తహాశీల్దార్లు 14 గ్రామాల్లో లాగిన్ అయ్యారని తెలిపారు. జగనన్నకు చెబుదాంలో జిల్లా నుంచి 313 ఫిర్యాదులు వచ్చాయన్నారు. 127 పరిష్కారం చెయ్యగా, 186 పురోగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు. స్పందనలో 4,123 అర్జీలు రాగా 3,858 పరిష్కారం చేశామన్నారు. 249 పరిష్కార దిశలో ఉన్నాయని, 16 రీ ఓపెన్ అయ్యాయని, వాటిని అధికారుల్ని ప్రత్యక్షంగా పంపి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయేతర భూ మారిడికి సంబంధించి 2,261 అర్జీలు రాగ 1,651 పరిష్కారం చేశామన్నారు. 1577 తుది ఉత్తర్వులు జారీ చేసి, రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మ్యుటేషన్ కరెక్షన్‌కి సంబంధించి 3,287 అర్జీలకు 3,225 పరిష్కరించామన్నారు. వాటిలో 2,906కి ఆమోదం తెలపగా, 319 అర్జీలు తిరస్కరించామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

తంటికొండలో 'జగనన్న ఆణిముత్యాలు'

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని తంటికొండ జడ్‌పి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ ఆధ్వర్యంలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల సచివాలయ కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ బదిరెడ్డి నాగవెంకటేశ్వరరావు హాజరయ్యారు. పదో తరగతిలో ప్రతిభ కనబర్చి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఎంసి చైర్మన్, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవోదయకు పలువురు ఎంపిక

ప్రజాశక్తి - యంత్రాంగం

నవోదయకు జిల్లాలో పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. **కడియం** మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ విద్యా సంవత్సరంలో మండలంలోని దుళ్ల ఎంపిపి-1 పాఠశాలకు చెందిన పొన్నగంటి బబ్లూ, వేల్పూరి లక్ష్మీదీపక్, నామాల భావన నవోదయకు ఎంపికయ్యారు. వీరికి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయుడు దొరబాబు కృషిని పలువురు అభినందించారు. అలాగే ఎంపిడిఒ కె.రత్నకుమారి, ఎంఇఒలు వి.లజపతిరాయ్, కె.నాగేశ్వరరావు, సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, తాతపూడి బాబి, హెచ్‌ఎంలు జి.ఆనంద్, గోపి రామబ్రహ్మం తదితరులు అభినందించారు. **నల్లజర్ల** మండలం దూబచర్లలోని శ్రీ సంఘమిత్ర విద్యాలయ పాఠశాల విద్యార్థిని పుల్లలపాడు గ్రామానికి చెందిన బోడిగడ్ల సౌమ్యశ్రీ, నవోదయకు ఎంపికైందని స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు. సౌమ్యశ్రీని సర్పంచ్ తాడిగడప బాలయ్య, వైస్ ప్రెసిడెంట్ కాసాని బాలగంగాధర్, దూబచర్ల పంచాయతీ కార్యదర్శి బి.రత్నం అభినందించారు.

ఐసిడిఎస్ పరిరక్షణకు దశలవారీ ఉద్యమం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఐసిడిఎస్ పరిరక్షణకు దశల వారీ ఉద్యమం చేపడతామణి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయాలని, తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇస్తానన్న హామీని నెరవేర్చాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాజమహేంద్రవరం ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు కె.శారద, సునీత అన్నారు. గురువారం స్థానిక దేవిచౌక్ వద్ద అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వాటి పరిష్కారానికి దశల వారీ ఉద్యమానికి రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్ పాదయాత్రలో తెలంగాణ కంటే అదనంగా ఒక వెయ్యి అంగన్‌వాడీలకు వేతనంగా ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కానినేటికీ దీన్ని నెరవేర్చలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలు చేయాలన్నారు. సంపూర్ణ పోషకాహారంలో నాణ్యత క్వాంటిటీని పెంచాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ఐసిడిఎస్ నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఎస్కేలు సూపర్‌వైజర్లు, స్థానిక రాజకీయ నాయకులు తనిఖీలు పేరుతో వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రోజుకో యాప్ తీసుకొచ్చి అంగన్‌వాడీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్ అద్దెలు రూ.6వేలకు పెంచినా కొన్నిచోట్ల సూపర్‌వైజర్లు అద్దెను రూ.4వేలకు మించి ఇవ్వడం లేదన్నారు. ఈ సమస్యలపై ఈనెల 26 నుంచి 29 వరకు జిల్లా స్థాయి జీపు జాతా నిర్వహిస్తున్నామని తెలిపారు. జులై 10 11 తేదీల్లో కలెక్టరేట్ వద్ద మహాధర్నా చేపడతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే విజయవాడలో నిరవధిక ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయులు రామలక్ష్మి, సెక్టార లీడర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమావేశంలో మాట్లాడుతున్న రాజులోవ

పంటను పరిశీలిస్తున్న అధికారులు

సాగు క్షేత్రాల పరిశీలన

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని పిట్టల వేమవరం,అన్నవరప్పాడు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారులు గురువారం సాగు క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడారు. మండలంలో ప్రకతి వ్యవసాయ విధానంలో పిఎండిఎస్ నవధాన్యాలను 1,800 ఎకరాల్లో సాగు చేస్తున్నారని తెలిపారు. భూమిని సారవంతం చేయడంలోనే కాకుండా పోషక లోపాలను నియంత్రించడంలో పచ్చిరొట్ట ఎరువుగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఈ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంలో కూరగాయలు, ఉద్యానవన పంటలపై మరింత అవగాహన తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రపు వెంకట్రావు, పొట్టి విద్యాలత, బొక్కా శ్రీనివాస్, పాల సూర్యనారాయణ, అవినాష్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

ప్రజాశక్తి - సీతానగరం

పెరిగిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఐఎంఎల్ నాయకులు పలివెల వీరబాబు డిమాండ్ చేశారు. మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రూఅప్ పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు వేయడం సబబు కాదన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, పెట్రో ధరలు, గ్యాస్ ధరల పెంపుతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ప్రభుత్వ తీరుతో రాష్ట్ర ప్రజలు మళ్లీ లాంతర్లతో బతికే రోజులొచ్చాయని విమర్శించారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

అక్రమ కట్టడాలు ఆపాలని వినతి

ప్రజాశక్తి -గోకవరం

గోకవరంలో కాలువ గట్లు, ప్రభుత్వ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ఆపాలని గురువారం బహుజన పరిరక్షణ సమితి సభ్యులు పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాస్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడారు. సంజీవయ్య నగర్ వెళ్లే దారిలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఉన్న ఊరకాలువ గట్టును ఆనుకొని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గతంలో ఆర్‌టిఐ ద్వారా కోరిన సమాచారం మేరకు పంచాయతీ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఈ భూమికి ఎటువంటి పట్టాలు మంజూరు చేయలేదని, కట్టడాలకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. వెంటనే వీటిని ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి సభ్యులు ఈది అశోక్, జి.శివప్రసాద్, పి.ప్రభ, ఐ.ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గోకవరం తహాశీల్దార్‌గా సుగుణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం తహాశీల్దార్‌గా డి.సుగుణ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో ప్రతిపాడు, కిర్లంపూడి మండలాల్లో ఎంఎస్‌ఒగా విధులు నిర్వహించారు. ఉద్యోగోన్నతిపై గోకవరం తహశీల్దార్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భగా పలువురు మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

వెలగదుర్రులో 'గడప గడపకూ'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వెలగదుర్రులో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయా, లేదా, వారి అవసరాలు గుర్తించడమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇంటింటా తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలాటి ఎల్లారీశ్వరి, జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, సర్పంచ్, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

50 మంది వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - గోపాలపురం

జడ్‌పిటిసి సభ్యులు కాకులపాటి లలిత, శ్రీను దంపతుల 18వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భీమోలులో 50 మంది వృద్ధులకు గురువారం దుస్తులను పంపిణీ చేశారు. తొలుత వారు కేక్‌ను కట్ చేశారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు. పలువురు ప్రముఖులు, అధికారులు వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధులకు చీరలను పంపిణీ చేస్తున్న జడ్‌పిటిసి సభ్యులు కాకులపాటి లలిత దంపతులు

కార్టూ'నిజం'

వాటి స్థానంలో వశీకరణ, క్షుద్రరాజ, మర్మయోగ, తాంత్రిక..టక్కుటమారా అవార్డులు ప్రవేశపెట్టామయ్యా...!!!

శాస్త్రవేత్తల సూచనలతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

భూసార పరీక్షలు అనంతరం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచనలు మేరకు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని జెసి ఎన్.తేజ్‌భరత్ పేర్కొన్నారు. గురువారం రాజవోలులో నిర్వహిస్తున్న భూసార పరీక్షా విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 1.40 లక్షల ఎకరాల పంటను రైతులు ఈ-క్రాప్‌లో నమోదు చేయించుకున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో 11,039 భూసార పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 4,437 పూర్తి చేశారన్నారు.కౌలు విధానంలో కౌలు రైతులు ఎదుర్కొనే సాధక బాధకాలు ప్రత్యక్షంగా తెలుసుకుని ఆధ్యాయనం చేసే ప్రక్రియలో రాజవోలు గ్రామానికి చెందిన రైతు మల్లెపూడి వీర వెంకట ఉదయకిరణ్ కి చెందిన 3.5 ఎకరాలను కౌలుకి తీసుకున్నామన్నారు. ఎంటియు 1,318 రకం వరి వంగడం సాగు చేస్తున్నట్లు తెలిపారు. జీవామృతంతో విత్తనశుద్ధి చేసి సహజ పద్దతిలో వ్యవసాయం చేస్తున్న తెలిపారు. నేల భూసారానికి అనుగుణంగా రసాయిన, సేంద్రీయ ఎరువుల వినియోగం ఉండాలని అధిక మొత్తంలో వినిగించడం వల్ల పంటకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. వాస్తవంగా కౌలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెట్టుబడి తదితర అంశాలను అధ్యయనం చేయడం కోసం ఈ భూమిని కౌలుకు తీసుకున్నామన్నారు. ఈ క్రమంలో క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకొనే దృష్ట్యా భూసార పరిస్థితులను తెలుసుకున్నానని తెలిపారు.

జిల్లా వ్యవసాయాధికారి ఎస్. మాధవరావు మాట్లాడుతూ మట్టినమూనాలను వేసవిలో తీయడం మంచిదని, పంట వేసే ముందు కోసిన తరువాత కూడా మట్టి నమూనాలను సేకరించవచ్చునన్నారు. మాగాణి భూముల్లో నీరు పెట్టక ముందే నమూనాలను తీయవచ్చునన్నారు. ఎరువులు వేసిన భూముల్లో నెల రోజులు తదుపరి మాత్రమే మట్టి నమూనాలను సేకరించాలని ఆయన పేర్కొన్నారు. జెసి వెంట రైతు ఉదయకిరణ్, ఇతర సిబ్బంది ఉన్నారు.

భూసార పరీక్షలను పరిశీలిస్తున్న జెసి తేజ్‌భరత్

మానవతా సంస్థకు విరాళం

ప్రజాశక్తి - తాళ్లపూడి

మానవతా సేవా సంస్థ మరిన్ని సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవడంతో పాటు వివిధ రూపాల్లో సంస్థకు దాతలు సహకరించాలని మానవతా మండల శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వర రావు కోరారు. తాళ్లపూడికి చెందిన అముకూరి విజయకుమార్, సువర్ణ దంపతుల కుమార్తె దాక్షిణ్య పుట్టినరోజు సందర్భంగా రూ.5వేల విరాళాన్ని సంస్థకు అందించారు.

చెత్తను పారిశుధ్య సిబ్బందికే అందించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

చెత్తను రోడ్డుపై వేయకుండా ఇంటికి వచ్చిన పారిశుధ్య సిబ్బందికి అందించాలని దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల వీరవెంకటసత్యనారాయణ గ్రామస్తులకు సూచించారు. గురువారం గ్రామంలోని బిసి కాలనీలో రోడ్లపై ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ పనులను ఆయన స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు..

నేరాలు ఘోరాలు

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-కడియం

జనవరి నెల నుండి వరుస దొంగతనాలకు పాల్పడుతూ కడియం పోలీసులకు కంటిమీద నిద్ర లేకుండా చేసిన నిందితుని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. సౌత్ జోన్ డిఎస్‌పి శ్రీనివాసులు కడియం పోలీస్ స్టేషన్‌లో గురువారం వివరాలను వెల్లడించారు. కడియం మండలం బుర్రిలంక గ్రామంలో గత జనవరి నెల నుండి జూన్ వరకు 5 వరుస దొంగతనాలు జరిగాయి. సిఐ పివిజి తిలక్ ప్రత్యేక దష్టి సారించి క్రైమ్ బ్రాంచ్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. కడియపులంక కాలువ రేవు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న బుర్రిలంక గ్రామానికి చెందిన డేగల శ్రీనివాసును అదుపులోకి తీసుకున్నారు. ఐదు దొంగతనాలు తానే చేసినట్టు అతడు అంగీకరించాడు. అతడి వద్ద నుంచి సుమారు 202.218 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 30 తులాల వెండి వస్తువులు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.12 లక్షలు ఉంటుందని డిఎస్‌పి తెలిపారు. క్రైమ్ బ్రాంచ్ సురేష్ బాబు, లక్ష్మణ్, ప్రసన్నకుమార్‌ను డిఎస్‌పి అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కడియం

కడియపులంక జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్‌ఎంపి వైద్యుడు అక్కడికక్కడే మతి చెందాడు. రాజమహేంద్రవరం రూరల్ మండలం కోలమూరు లో నివాసముంటున్న తాతపూడి ప్రసాద్ (50) తన స్వగ్రామం ఆలమూరు వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆయన మతి చెందినట్లు తెలుస్తోంది.

బస్సు ఢీకొని యువకుడు మరణం

ప్రజాశక్తి-రాజానగరం

తూర్పుగోనుగూడెం సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొని ఒక యువకుడు మృతి చెందాడు. మరొక యువకునికి తీవ్ర గాయాలైనాయి. దీనిపై స్థానిక పోలీసులు తెలిపిన వివరాలివి. బుధవారం అర్ధరాత్రి శ్రీరాంనగర్‌కు చెందిన అల్లు రఘ(23), రాకోటి సాయి బైకుపై జగ్గంపేట వెళుతుండగా ట్రావెల్ బస్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రఘ తలకు బలమైన గాయం తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. సాయి కాళ్లకు తలకు తీవ్ర గాయాలయ్యాయి.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-జగ్గంపేట

పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్ అదుపులోకి తీసుకున్నారు. పోలవరం కాలువ వద్ద పేకాడుడుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. వీరిపై కేసు నమోదు చేసి రేపు ఉదయం కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

ఎరువుల దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై వ్యవసాయ శాఖ తనిఖీ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు చేపట్టారు. వ్యవసాయ శాఖ డిడి హరి ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో పలు దుకాణదారులకు చిన్నచిన్న మార్పులు చేర్పులు సూచించారు. లింగంపర్తిలోని లక్ష్మీపార్వతి ఎరువులు పురుగుమందు దుకాణంలో భారీ ఎత్తున అవకతవకలను అధికారులు గుర్తించారు. వివిధ కంపెనీలకు చెందిన 37.575 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మకాలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దాడుల్లో వ్యవసాయ అధికారులు కె.సంజయ్ కుమార్, వి.అశోక్, బి.జ్యోతి సిబ్బంది ఉన్నారు.

సేవల్లో సామర్లకోట శ్రీ భీమేశ్వర క్లబ్ ప్రథమం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సభలో పాల్గొన్న మంగతాయారు

లయన్స్ క్లబ్ 316 (బి) జిల్లాలో సామర్లకోట శ్రీ భీమేశ్వర క్లబ్ సేవల్లో మొదటి స్థానంలో నిలిచిందని లయన్స్ జిల్లా గవర్నర్ మాటూరి మంగతాయారు అన్నారు. గురువారం లయన్స్ జిల్లా గవర్నర్ మంగతాయారు అధికార పర్యటనలో భాగంగా సామర్లకోట క్లబ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక క్లబ్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే జిల్లా క్లబ్ సమాజ సేవ విషయంలో ప్రథమ స్థానంలో పయనిస్తోందన్నారు. జిల్లా క్లబ్ ద్వారా ఇప్పటి వరకు 15 మెగా ఈవెంట్స్ నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. కేవలం జిల్లా పరిధిలోని అన్ని క్లబ్బుల్లో ఉన్న సభ్యులందరి సమిష్టి కషితోనే ఇది సాధ్యమైందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నో క్లబ్బులు ఉండగా లయన్స్ క్లబ్ మాత్రం సమాజ సేవ విషయంలో ఎంతో ముందుందన్నారు. 210 దేశాల్లో 14 లక్షల మంది సభ్యులు ఉన్న లయన్స్ క్లబ్ సేవలు అందించడం చిన్న విషయం కాదన్నారు. రానున్న రోజుల్లోనూ జిల్లా క్లబ్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున జిల్లాలోని క్లబ్బులన్నీ ఇదే ఉత్సాహంతో సమిష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం పేదలకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు, వంటి సామాగ్రిని అందించారు. ఇటీవల యోగా పోటీల్లో ప్రతిభ చూన యశ్వంత్‌కు నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈదల ఈశ్వర కుమార్, సుధారాణి, సేపేని సురేష్, శ్రీనివాస్, కర్రి ఆదినారాయణ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గుండు శంకర్రావు, కొర్లమండ వీరభద్రరావు, ఎం.విజయలక్ష్మి, కొర్లమండ శ్రీవాణి, డి.రాజు పాల్గొన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా భవన నిర్మాణాలు

ప్రజాశక్తి-కాకినాడ

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ భవన నిర్మాణాలను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా జిల్లా ప్రజాపరిషత్, వ్యవసాయం, డ్వామా, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, డివిజన్ స్థాయి అభివద్ధి అధికారులతో ప్రభుత్వ శాశ్వత భవనాల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినందున జిల్లాలో చేపట్టిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా అవసరమైన సిమెంటు, స్టీలు, ఇసుక అందుబాటులో ఉంచినట్లు కలెక్టరు తెలిపారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తయిన మేరకు బిల్లులను అప్‌లోడ్ చేయాలన్నారు. నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్న భవనాలపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి, ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఇఒ ఎ.రమణా రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఆర్.రమేష్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాస్, కాకినాడ డిఎల్‌డిఒ పి..నారాయణ మూర్తి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనుల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి-కాకినాడ

భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం రెండో దశ రీ సర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. అసిస్టెంట్ సిసిఎల్ఎ ఇంతియాజ్, సర్వే-సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్ గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ కలెక్టరు కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలక్కియ, సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. రెండో దశ రీసర్వే పనులు, మ్యుటేషన్, భూ బదలాయింపు తదితర అంశాలపై సిసిఎల్ఎ అధికారులు జిల్లా కలెక్టర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకంలో భాగంగా రెండో దశలో 128 గ్రామాల్లో సర్వే పనులు చేపట్టినట్టు చెప్పారు. ఈ పనులను క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎడి సర్వే బి.లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జులై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం

ప్రజాశక్తి-కాకినాడ

వచ్చే జూలై 1వ తేదీ నుంచి జగనన్న సురక్ష పథకం అనే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ పథకానికి సంబంధించి బుధవారం అమరావతిలో సిఎం జగన్ నేతత్వంలో ఎంఎల్ఎలతో సమావేశం నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలను కాకినాడ నగరంలో గురువారం ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం తరహాలో కొత్త కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాక ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి అందాలనే ఉద్దేశంతో వాలంటీర్లు ఇళ్లకు వెళ్లి వారి ధ్రువీకరణ పత్రాలను నమోదు చేస్తారని తెలిపారు. వారి ఫిర్యాదులను నమోదు చేసి మెగా మేళా నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు పథకాలను వర్తింపచేస్తారన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో అమలు అవుతుందని, జులై1నుండి నెల రోజుల పాటు ఇంటింటి సర్వే జరుపుతారన్నారు. అర్హత లేకపోతే వారికి కారణాలను వివరిస్తామని, ప్రజలు వారికి సమస్యలు తెలియజేయాలని ద్వారంపూడి కోరారు.

నిర్వాసితులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పోలవరం ప్రాజెక్టు కోసం తమ ఊర్లు, ఇల్లు భూములు త్యాగం చేసిన నిర్వాసితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేశాయని సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు విమర్శించారు. పోలవరంలో మునుగుతున్న లక్షకు పైగా కుటుంబాలకు చట్టాల ప్రకారం ఇచ్చిన హామీల మేరకు సహాయ పునరావాసం కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. నిర్వాసితుల పునరావాసం కోసం పది సంవత్సరాల నుంచి ఆందోళనలు నిర్వహించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. వేరే ప్రదేశానికి సాగునీరు అభివద్ధి కోసం సర్వం త్యాగం చేసిన ప్రజల విషయంలో బిజెపి, వైసిపి రెండు ప్రభుత్వాలూ స్పందించట్లేదని, పోరాటాలతోనే ప్రభుత్వాలను కదిలించగలగాలని చెప్పారు. దీనిలో భాగంగా సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితుల మహాపాదయాత్ర ప్రారంభమయ్యిందన్నారు. పాదయాత్రలో భాగంగా సుమారు 400 కిలోమీటర్లు పాదయాత్ర చేసి జూలై 4న విజయవాడ చేరుకుంటారని ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాంతంలోని ఆదివాసీలు గిరిజనులు దళితులు గిరిజనేతర రైతులు వందలాది మంది పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వి.రాజబాబు, డి.అదృష్టదీపుడు, పి.గోపాలకష్ణ, సిహెచ్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యానాం వార్తలు

జెట్టి వద్ద నిరసన చేస్తున్న గ్రామస్తులు

గ్రామాభివృద్ధికి సహకరించాలని నిరసన

ప్రజాశక్తి - యానాం

యానాం దరియాలతిప్ప ఏటి గట్టు మార్గంలోని జెట్టీ నుంచి ఐ.పోలవరం మండలం మూలపొలం వరకు పైపులైన్ నిర్మాణానికి సామగ్రి ఎగుమతి చేస్తున్న శ్రీ రాధా ఎంటర్ప్రైజెస్ కంపెనీ తమ గ్రామాభివృద్ధికి సహకరించాలని ఉద్యోగాలు ఇవ్వాలని గ్రామస్తులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. శ్రీ రాధా ఎంటర్ప్రైజెస్ కంపెనీ ప్రతినిధులు, గ్రామస్తులు పరస్పరం చర్చించుకున్నారు. కంపెనీ ప్రతినిధులు గ్రామాభివద్ధికి సహకరిస్తామని గ్రామంలోని స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుకోటి నాగేశ్వరరావు, సబ్బతి శ్రీనివాసరావు, మోకా బుజ్జి పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కోర్సులకు 27న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - యానాం

యానాం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ల భర్తీకి ఈ నెల 27 మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ వేలాయుధం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్, సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచీల్లో సీట్లకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సుభానికేతన్ విద్యాసంస్థపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కాకినాడ

నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు నిర్వహిస్తున్న కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో సుభానికేతన్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన గురువారం డిఇఒకు వినతిపత్రం ఇచ్చారు. ఈ నెల 24వ తేదీ వరకు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలన్నిటికీ ఒంటిపూట సెలవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జిఒ ఇచ్చిందని, కానీ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థ గుర్తింపుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి దినేష్ కుమార్, నాయకులు సాహిత్, వాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -కరప

గురజనాపల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ బి.సునీత స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధులతో గురువారం క్రీడా సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. విద్యార్థులు అందరూ బాగా చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మంచి క్రీడాకారులుగా రాణించాలని, జీవితంలో తమకు నచ్చిన అంశంలో బెస్ట్‌గా నిలవాలని కోరారు. హెచ్ఎం ఎం.సాయిమోహన్, స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు , వ్యాయామ ఉపాధ్యాయులు, నాగలింగేశ్వరావుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం వివి రమణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాటిలైట్ సిటీలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

శాటి లైట్ సిటీ సచివాలయం-3 బి-బ్లాక్‌లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాని నిర్వహించారు. వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. వాటి అమలు తీరుపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, డ్రెయినేజీల సమస్యలను పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వీటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట కలిశెట్టి అచ్చెన్నాయుడు, బత్తిన అప్పారావు, రుంకాని రవి, పుచ్చా గోవిందరెడ్డి, బొమ్మి శ్రీను, రుంకాని రమణమ్మ,కొండిపూడి పద్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఆలమూరు

పనులు పరిశీలిస్తున్న ఎంపిపి లక్ష్మణరావు, తదితరులు

మండలంలోని చొప్పెల్ల దానాలమ్మ పుంతకు గ్రావెల్ రోడ్డు నిర్మిస్తున్నారు. గురువారం వైసిపి నేత దంగేటి బాపనియ్య, వార్డు సభ్యులు తోట సూరిబాబు, కార్యదర్శి శ్యామ్ సుందర్, కాంట్రాక్టర్ పట్టాభి రామన్నలతో కలసి ఎంపిపి తోరాటి లక్ష్మణరావు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన దష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డికి తెలియజేశానని అన్నారు. ఆయన వేగంగా స్పందించి పుంతకు గ్రావెల్ రోడ్డు నిర్మించాలని ఆదేశించారన్నారు. మండల పరిషత్ నిధులతో పనులు వేగవతంగా జరుగుతున్నాయనిఅన్నారు.

త్వరితగతిన రోడ్డు పనులు పూర్తిచేయాలి

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని మారేడుబాక గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, మండల ఇంజినీర్ నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నాణ్యత, ప్రమాణాలతో త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు చేయాలన్నారు. అంతేకాకుండా మిగిలిన 11 గ్రామపంచాయతీల్లోనూ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా ద్వారపూడి, కేశవరం గ్రామాల్లో అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని విద్యుత్ సిబ్బందికి తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మాడి సూచించారు. గురువారం రాజమహేంద్రవరం విద్యుత్ భవన్ ఆపరేషన్ సర్కిల్, రాజమహేంద్రవరం విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయా డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివద్ధి పనులను, విద్యుత్ రెవెన్యూ వసూళ్లు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, జగనన్న కాలనీ విద్యుద్దీకరన పనులపై ఆరా తీశారు. 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై, పెండింగ్‌లో ఉన్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులపై సమీక్షించి సూచనలు చేశారు. రాబోయే వేసవి లోపు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపి ట్రాన్స్ కో ఉన్నతాధికారులు, ఎస్ఇ టివిఎసఎన్.మూర్తి, అధికారులు బి.రమేష్‌ప్రసాద్, డి.చంద్రం, ఎవి.సూర్యప్రతాప్ తదితరులు పాల్గొన్నారు..

జగనన్న సురక్ష పై సమీక్ష చేస్తున్న కమిషనర్ రామారావు

జగనన్న సురక్ష టీములు సిద్ధం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

జూలై ఒకటో తేదీ నుంచి చేపట్టే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణకు టీములను సిద్ధం చేసినట్టు మున్సిపల్ కమిషనర్ జె.రామారావు చెప్పారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయాల అధికారులు, వాలంటీర్లతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం కార్యక్రమాలు నిర్వహించేందుకు వారం రోజులు ముందుగానే వాలంటీర్లు గడప గడపకు వెళ్లి హౌస్ హోల్డ్స్ దగ్గర వారికి అవసరం అయిన సేవల గురించి వివరాలు సేకరించాలన్నారు. అలా సేకరించిన ప్రజా అవసరాలన్నిటిని జగన్నన్న సురక్ష ద్వారా టైం షెడ్యూల్ ప్రకారం వారికి వాటిని అందించాలన్నారు. కాగా దీనిపై అవగాహన, ప్రజలతో ఎలా మమేకం కావాలి, ప్రజల అవసరాలను ఎలా సేకరించాలి, వాటికి కావాల్సిన డాక్యుమెంట్స్ ఎలా సిద్ధం చేసుకోవాలి, వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎలా చూసుకోవాలనే విషయాలపై చర్చించారు. పథకం అమలుపై సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మున్సిపల్ ఎఇగా పవన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మండపేట

మండపేట మునిసిపల్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా పవన్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ముమ్మిడివరం నగర పంచాయతీ నుంచి ఇక్కడికి వచ్చారు. ఇది ఇలా ఉండగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డివిజినల్ ఇంజినీర్ సత్యనారాయణ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కు బదిలీ అయ్యారు.

'స్వచ్ఛ నిడదవోలు'ను నిర్మిద్దాం...

ప్రజాశక్తి-నిడదవోలు

మత్తు పదార్థాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా 'చెత్తను తొలగిద్దాం-స్వచ్ఛ నిడదవోలు'ను నిర్మిద్దామని ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. కోటసత్తెమ్మ ఆలయం చెంతనున్న డంపింగ్ యార్డ్‌లో లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌లో వేయడంతో పేరుకుపోయిందన్నారు. దీని వల్ల స్థానికులతో పాటూ, యాత్రికులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.29 కోట్లతో ఏర్పాటు చేసిన ప్రాసెసింగ్ యూనిట్‌వల్ల చెత్త ప్రక్షాళన జరుగుతుందన్నారు. యార్డ్‌లో సుమారు 37వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు పేరుకు పోయాయని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ప్లాస్టిక్, ఇనుము, గాజు, చెక్క, ఇసుక, వంటివి వేరుచేసి ప్రాసెసింగ్ చేయడం ద్వారా వచ్చే వ్యర్థలను గుంటూరులోని జిందాల్ పవర్ ప్లాంట్‌కు తరలిస్తారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగడ బాలరాజు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

చిన్న వయస్సు నుంచే విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు గురువారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షులు హి మాన్షు శుక్లా మాట్లాడుతూ గత మే నెల ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు వార్షిక వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించారన్నారు. జిల్లాలో వివిధ కళాశాలలో పాఠశాలలు ప్రాంగణాలలో 50 క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించారన్నారు. వీటికి సంబంధించి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా పరికరాలకు, ఈ 50 క్యాంపులకు రూ.3.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్క క్యాంపుక్ ఖర్చులకు రూ.500 చొప్పున, ప్రశంసా పత్రాలు, ప్రింటింగ్ రూ.500 చొప్పున, క్యాంప్ నిర్వహణకు నియమించిన కోచ్ కు గౌరవ వేతనంగా రూ.వెయ్యిొప్పున పంపిణీ చేయడం జరిగిం దన్నారు. దీనిలో భాగంగా గురువారం క్రీడాకారులకు క్రీడా పరికరాలు ధవపత్రాలు అందజేశారు. ప్రతి ఒక్కరు చిన్ననాటి నుంచి వ్యాయామ అలవాట్లతో పాటుగా చక్కటి జీవనశైలిని అలవర్చుకుంటే జీవితం ప్రశాంతంగా ఉంటుందని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో వార్షిక వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాలకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రస్తుతం నిర్వహించిన 20 క్రీడాంశాలలో ఆసక్తిని కనబరిచి ప్రతిభాపాటవా లు చక్కటి ప్రోటీన్షియల్ తో క్రీడారంగంలో రాణించి జిల్లాకు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.అమలాపురం నివాసి రంకిరెడ్డి సాయిరాజ్ సాత్విక్ ప్రముఖ క్రీడాకారుడుగా నిలవడం జరిగిందని యువత అతనిని స్ఫూర్తి ఆదర్శంగా తీసుకొని క్రీడారంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలాసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్, వ్యాయా మ ఉపాధ్యాయులు వివిధ రంగాలకు సంబంధించిన కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బాల భారతి విద్యార్థి నవోదయకు ఎంపిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగిలోని బాలభారతి విద్యా నికేతన్ విద్యార్థి మాసగిరి దివ్య ప్రసన్న నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పితాని బాల వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి దివ్య ప్రసన్నను పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం

ప్రజాశక్తి - పెరవలి

మత్తు పదార్థాలను వాడటం ద్వారా భవిష్యత్తు నాశనమవుతుందనినీ తోడు మానసిక వికాస కేంద్రం, డాన్ బాస్కో నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ విజయవాడ క్లస్టర్ కో-ఆర్డినేటర్ శ్రీతేజ్ కుమార్ అన్నారు. 26న అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముక్కామల గ్రామ సచివాలయంలో సిబ్బంది ఆధ్వర్యంలో దీన్ని ఆవిష్కరి ంచారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు తెలియ జేశారు. యువతను మత్తుపదార్థాల నుంచి కాపాడుకునే బాధ్యత అంద రిపైనా ఉందన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
O.S. No. 261/2023
Between:
1. కరుపోలు రాంబాబు, S/o. సూర్యనారాయణ, డోర్ నెం. 4-225, ఉప్పర కాలనీ, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్, తూ॥గో॥జిల్లా.
2. కరుపోలు సుబ్బారావు, S/o. సూర్యనారాయణ, డోర్ నెం. 4-225, ఉప్పర కాలనీ, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్, తూ॥గో॥జిల్లా.
3. నైనాల లీలావతి, W/o. వెంకట దుర్గారావు, డోర్ నెం. 23-32-22, పాపరాజు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ అర్బన్, కృష్ణా జిల్లా.
4. అగ్గల పద్మావతి, W/o. స్వామి కుమార్, డోర్ నెం. 4-223, ఉప్పర కాలనీ, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్, తూ॥గో॥జిల్లా.
-వాదులు
మరియు
1. ది డిస్ట్రిక్ట్ కలెక్టరు, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం
2. ది తాహసీల్దార్, రాజమహేంద్రవరం రూరల్ మండలం, బొమ్మూరు, తూ॥గో॥జిల్లా
-ప్రతివాదులు
నోటీసు
పై నెంబరు దావా గ్రంధమును వాదులు చనిపోయిన కరుపోలు సూర్యనారాయణ గారికి వారసులుగా డిక్లేరు చేయమని కోరుచూ పై కోర్టు వారి వద్ద దాఖలు చేయడమైనది. సదరు దావాపై ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల సదరు వాయిదాకు అనగా ది. 30-6-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోవలెను. లేనియెడల దావాను మీ పరోక్షమందు విచారించబడును.
J.B.S.BAPUJI, Advocate
Rajamahendravaram, Cell: 9866472266

మహారాజశ్రీ రాజమండ్రి 2వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టు
O.S. No. 736/2022
Between:
మండపాటి సత్యనారాయణరాజు -వాది
మరియు
కిలారపు మేరీకుమారి, వగైరాలు
-ప్రతివాదులు
1వ ప్రతివాది: కిలారపు మేరీకుమారి, D/o. కిలారపు రామకృష్ణ (లేటు), డోర్ నెం. 104-4-59, వరలక్ష్మి కాలనీ, హుకుంపేట, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీరు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుట వలన శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం ఈ పేపరు ద్వారా తెలియజేయమని ది. 13-7-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టుకు మీరు స్వయంగా గాని, లేదా మీ లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 13-07-2023
J.B.S.BAPUJI, Advocate
Rajamahendravaram
Cell: 9866472266

పాస్‌పోర్టు పడిపోయినది
వాకలగరువు గ్రామానికి చెందిన మండపాటి వెంకట రమణ, తండ్రి: నరసింహామూర్తి పాస్‌పోర్టు నెం. N7194534 ది. 09-06-2023వ తేదీన వాకలగరువు నుండి అంబాజీపేట సెంటర్‌కు జిరాక్స్‌కు వెళుతున్న సమయంలో మార్గ మధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
మండపాటి వెంకటరమణ
S/o. నరసింహామూర్తి, బుల్లియ్య కాలనీ, వాకలగరువు గ్రామం, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్: 95025 16351

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
Tr.O.P.No. 56/2022
Between:
Kakarlapudi Venkata Pullamraju ...Petitioner
AND
Kakarlapudi Venkata Suryanarayana Raju @ Arasavelli and Others ...Respondents
R-20: D.Sujatha, W/o. Venkata Suryanarayana Raju, Hindu, age 37 Years, Resident of Srirama Nagar Colony, Vizianagaram.
R-22: G.V.V.Appala Narasimha Raju, S/o. Atchutharama Raju, Hindu, age 45 Years, Resident of Bank Colony, Tuni, E.G.District.
R-23: P.Rama Devi, W/o. Chandra Sekhara Raju, Hindu, age 40 Years, Resident of Rambilli Village and Mandal, Visakhapatnam Dist.
R-24: Pinnamaraju Latha Devi, W/o. Saibaba, Hindu, age 35 Years, Resident of Rambilli Village and Mandal, Visakhapatnam Dist.
R-25: Dantuluri Venkata Ramanaraju, S/o. Late Appalanarasimha Raju, Hindu, age 50 Years, Business, Resident of Pithapuram Village and Mandal, E.G.Dist.
R-26: Dantuluri Simhadriraju, S/o. Late Appalanarasimha Raju, Hindu, age 45 Years, Business, Resident of Pithapuram Village andMandal, E.G.Dist.
R-28: Pinnamaraju Vani @ Bangaramma, W/o. (Late) Mani VArma, Hindu, age 30 Years, Resident of Rambilli Village and Mandal, Visakhapatnam Dist.
పై నెంబరు ట్రాన్స్‌ఫర్ ఓ.పి.లో 20, 22, 23, 24, 25, 26, 28 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున ది.11-07-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వి.సోమేశ్వరరావు
పాలెపు అప్పారావు
అడ్వకేట్స్, శ్రీరామ్ నగర్
రాజమండ్రి, 22-6-2023.
రాజమండ్రి. సెల్: 98661 28918